## 5 ఉపకరణాలు, పరికరాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం పొందటము



'ఎఫ్‌పిఓ'లు తమ సేవల్లో భాగంగా మహిళలకు అనుకూలమైన ఉపకరణాలు, పరికరాలను అందుబాటులోకి తేవాలి, సాంకేతిక పరిజ్ఞానం, పద్ధతులు, ఉపకరణాలు, పరికరాలు, స్మార్ట్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్ వంటివాటిని వినియోగించుకునేలా మహిళలకు శిక్షణ ఇవ్వాలి.

## 6 వ్యాపార సంబంధాల ఏర్పాటు

మహిళా 'ఎఫ్‌పిఓ'లకు మార్కెట్ కార్యకలాపాల్లో రాణించే సామర్థ్యం ఉన్నప్పటికీ వివిధ కారణాలు అవరోధముగా నిలుస్తున్నాయి. ఈ అవరోధములను అధిగమించుటకు మహిళా 'ఎఫ్‌పిఓ'లకు అవసరమైన మేరకు క్రింది విధంగా చేయూత, సహకారం ఇవ్వాలి:




- 'ఎఫ్‌పిఓ'లు, స్వయం సహాయక సంఘాల సమాఖ్యలకు మధ్య వ్యాపార సంబంధాలు నెలకొల్పడం
- వ్యాపార సంబంధాలు ఏర్పరచడంలో మహిళల 'ఎఫ్‌పిఓ'లు, మహిళా నాయకత్వం గల 'ఎఫ్‌పిఓ'లకు ప్రాధాన్యం, సహకారం ఇవ్వడం
- వివిధ సేవలందించేవారు, వ్యవసాయ వ్యాపార సంస్థలు, ఆర్థిక సంస్థలతో భాగస్వామ్యము, సంప్రదింపులకు వీలు కల్పించడం

## 7 లింగపరమైన అంశాల తనిఖీ

'ఎఫ్‌పిఓ'లో లింగపరమైన విధానాలు, పనితీరుపై స్వీయ-సమీక్ష చేసుకోవడానికి లింగపరమైన తనిఖీ ఒక ముఖ్య సాధనం, లింగపరమైన అంశాల తనఖీలో క్రింది చర్యలు ప్రధానమైనవి:

- 'ఎఫ్‌పిఓ'లో లింగపరమైన విధానం రూపకల్పన
- లింగపరమైన ప్రధాన సూచికలపై 'ఎఫ్‌పిఓ'ల పర్యవేక్షణ, సమీక్ష
- లింగపరమైన అంశాల తనిఖీ విధానము రూపకల్పన, 'ఎఫ్‌పిఓ'ల వార్షిక తనిఖీ
- అన్ని సమావేశాలు, కార్యక్రమాలు, నివేదికలలో లింగపరమైన అంశం చర్చనీయ అంశముగా వుండాలి




## 8 గుర్తింపు మరియు పురస్కారాలు



వ్యవసాయం మరియు 'ఎఫ్‌పిఓ'లలో గణనీయ పాత్ర పోషించిన మహిళా రైతులకు 'మహిళా నాయకత్వ అవార్డు' రూపంలో తగిన గుర్తింపు ఉండాలి. తద్వారా ఇతర మహిళా రైతులు కూడా సభ్యులుగా చేరడానికి, నాయకత్వం వహించడానికి స్ఫూర్తి లభిస్తుంది. అలాగే 'ఎఫ్‌పిఓ' లలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించే పురుషులను గుర్తించి అవార్డులు ఇవ్వాలి

## 9 ఆధారపూరిత విధానములపై అనుకూలముగా సంప్రదింపులు జరపటము

'ఎఫ్‌పిఓ'లు, విలువ గొలుసు కార్యకలాపాల్లో మహిళల పాత్ర, నాయకత్వం, భాగస్వామ్యాలను ప్రోత్సహించుటకు, బలోపేతం చేయుటకు విధాన రూపకర్తలు, వివిధ స్థాయిలలోని అధికారులను ప్రభావితం చేయుటకు సలహా సంప్రదింపులు జరిపే దిశగా క్రింది కార్యక్రమాలు చేపట్టాలి:

- మహిళా రైతులు, మహిళల నాయకత్వంలోని 'ఎఫ్‌పిఓ'ల విజయగాధలు, అనుభవాలను ప్రచురించాలి
- కార్యాచరణాత్మక పరిశోధన, ప్రభావ అధ్యయనాల ద్వారా నిదర్శనలు సృష్టించడం
- వివిధ స్థాయిలలో కలిసి పనిచేయటము కోసం సంస్థలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుంటూ పరస్పరం నేర్చుకోవడం



## 'ఏపీమాస్' గురించి

'ఏపీమాస్', 2001లో స్థాపించబడి రెండు దశాబ్దాలుగా జాతీయ స్థాయి వనరుల సంస్థగా విశ్వసనీయత సాధించడమేగాక, ప్రసిద్ధ సంస్థగానూ రూపొందింది. ఈ సంస్థ భారతదేశంతోపాటు ఇతర వర్ధమాన దేశాల్లోనూ ప్రజా భాగస్వామ్య సంస్థలను (స్వయం సహాయక సంఘాలు, 'ఎఫ్‌పీఓ'లు, వాటి సమాఖ్యలు) ప్రోత్సహిస్తూ, బలోపేతం చేయడం ద్వారా వాటిని సుస్థిరమైన వ్యాపార సంస్థలుగా తీర్చిదిద్దుతోంది.

## అజీవ (వ్యవసాయంలో మహిళా సాధికారత ద్వారా లింగ సమానత సాధించడం) గురించి

భూమి, వ్యవసాయంపై మహిళా రైతుల హక్కుల ధృవీకరణ దిశగా 2017లో 'ఏఈఐఎన్' (AEIN), 'ఏపీమాస్' సంయుక్తంగా 'అజీవ' కార్యక్రమము అమలు కోసం ముందుకొచ్చాయి. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని 4 మండలాల్లో (ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ధర్మవరం, అనంతపురం రూరల్; తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగరిగుట్ట, బొమ్మల రామారం) ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ కార్యక్రమము మూడోదశ (2021-2023) లో వుంది. ఈ కార్యక్రమము క్రింది ప్రధాన లక్ష్యాలతో అమలవుతోంది:

- సామర్థ్యం పెంపు, అనుసంధానం మరియు వ్యాపార కార్యకలాపాల ద్వారా నాలుగు మహిళా 'ఎఫ్‌పిఓ' లలో సుస్థిరత సాధించడం
- లింగపరమైన అవగాహన, సామర్థ్యముల పెంపు ద్వారా వ్యవసాయ విలువ గొలుసులో మహిళా రైతుల ప్రవేశం, నాయకత్వం, భాగస్వామ్యంతో 10 'ఎఫ్‌పిఓ'లలో లింగపరమైన అడ్డంకుల తొలగింపు
- విజ్ఞానం పంచడం, నిదర్శన ఆధారిత సంప్రదింపులతో దేశమంతటా 'ఎఫ్‌పిఓ' లలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం

'ఏపీమాస్' అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత్వం, మద్దతుతో ఆంధ్రప్రదేశ్‌లో 'యాక్షన్ ఫ్రెటర్నా (ACCION FRATERNA), 'రెడ్స్' (REDS), తెలంగాణలో 'పీస్' (PEACE), 'జీఎంఎం' (GMM) స్వచ్ఛంద సంస్థలు 4 మహిళా 'ఎఫ్‌పీఓ'ల (భూమాత, అనంత గ్రామీణ, అజీవ, దీశాలి)కు పూర్తి చేయూతనిచ్చి నడిపిస్తున్నాయి.

apmas
APMAS
Plot 11&12, HIG, HUDA Colony, Tanesha Nagar,
Manikonda, Hyderabad – 500089
Ph: +91 08413403118 | +91 08413403118
www.apmas.org | email: info@apmas.org

Aide à l'Enfance de l'Inde et du Népal



# రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో మహిళల ప్రాముఖ్యం: వ్యూహాలు



## రైతుఉత్పత్తదారుల సంస్థలలో మహిళల ప్రాముఖ్యం: వ్యూహాలు

1. మహిళా రైతుల సామూహీకరణ
2. మహిళా నాయకత్వం
3. సామర్థ్యం మరియు నైపుణ్యం పెంపుదల
4. వనరులు పొందుట, వాటిపై నియంత్రణ
5. ఉపకరణాలు, పరికరాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం
6. వ్యాపార సంబంధాల ఏర్పాటు
7. లింగపరమైన అంశాల తనిఖీ
8. గుర్తింపు మరియు పురస్కారాలు
9. ఆధార పూరిత విధానములపై అనుకూలముగా సంప్రదింపులు జరపటము

# నేపథ్యం

భారతదేశంలో వ్యవసాయ రంగానికి రైతులుగా, కార్మికులుగా మహిళలే వెన్నెముకగా ఉన్నారు. వ్యవసాయరంగంలో మహిళలవాటా 70 శాతంగా ఉన్నప్పటికీ సంప్రదాయకంగా వారి కృషిని తక్కువగా అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా వివిధ గణాంక చర్యల పరంగావారి పాత్ర దాదాపు శూన్యంగా కనిపిస్తుంది. మహిళా రైతులకు భూమి, పశుసంపదపై యాజమాన్య హక్కులు పరిమితం. దీంతోపాటు ఉత్పాదక వస్తువులు, సాంకేతిక పరిజ్ఞానం, రుణసౌకర్యం, వివిధ సేవల అందుబాటు కూడా పరిమితమే. అలాగే పురుషులతో పోలిస్తే విద్య, సమాచారం, శిక్షణ మరియు సలహా సేవలు వంటివి పొందే మార్గాలు కూడా పరిమితం. వారి రాకపోకలు ఇంటికి-పొలానికి మాత్రమే పరిమితం. ఈ లింగ అసమానతల వల్ల సహకార సంఘాలు, రైతు సంస్థలలోనూ మహిళల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం చాలా తక్కువగా, ప్రాధాన్యంలేనిదిగా ఉంటోంది.

ఈ విధంగా పైన పేర్కొన్న రకరకాల పరిమితులు వ్యవసాయ రంగంలో మహిళల ఉత్పాదక సామర్థ్యానికి అడ్డంకులుగా ఉన్నాయి. అంతేగాక దేశం నిర్దేశించుకున్న ఆర్థిక-సామాజిక అభివృద్ధి లక్ష్యాల సాధనలో వారి పాత్రను తగ్గిస్తున్నాయి.

ఈ సందర్భములో వ్యవసాయ రంగంలోని లింగ అసమానతలను తొలగిస్తే, ప్రపంచంలో ఆకలితో అలమటించేవారి సంఖ్యను 15 కోట్లదాకా తగ్గించవచ్చని ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ) గుర్తించింది. భారతదేశ వ్యవసాయరంగంలో 'మహిళాశక్తి' పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా ఆధునిక సరఫరా గొలుసు వ్యవస్థ ముందడుగు వేస్తున్న ఈ సమయంలో, వ్యవసాయరంగంలో వ్యూహాల రూపకల్పన చేసి, లింగపరమైన విభేదాలను తగ్గించవలసిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ఇందుకు తగినట్లుగా కుటుంబ స్థాయిలోనే కాకుండా సామాజికంగా, జాతీయ స్థాయిలో ఆహారం మరియు ఆర్థిక భద్రత సాధనతో సహా మహిళా సాధికారత సాధించుటకు రైతు ఉత్పత్తిదారుల సంస్థలను శక్తివంతమైన ఉపకరణాలుగా, అందివచ్చిన అవకాశాలుగా పరిగణించాలి. ఈ దిశగా 'ఎఫ్.పి.ఓ'లలో లింగ అంతరాలను తగ్గించడం కోసం 'ఏపీమాస్' వ్యూహాలను తయారు చేసింది. మహిళా, పురుష రైతులతో పాటు క్షేత్రస్థాయిలోని కీలక భాగస్వామ్య సంస్థలు, సిబ్బందితో సంప్రదింపులు జరిపి వీటిని రూపొందించింది.

'ఏపీమాస్' ప్రోత్సాహముతో ఏర్పాటయి, సహకారంతో వృద్ధి చెందుతున్న 'ఎఫ్పిఓ' లలో మహిళా రైతుల అభివృద్ధి మరియు సాధికారత సాధించటమే ఈ వ్యూహ పత్రం ప్రధాన లక్ష్యం. ఇందులో నిర్దిష్ట లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి...

- 'ఎఫ్పిఓ'లలో మహిళలు తమ పూర్తి సామర్థ్యం గుర్తించగలిగేలా, మరియు విలువ గొలుసు కార్యకలాపాలన్నిటిలోనూ సమానంగా పాల్గొనేలా వారి పట్ల మొగ్గుచూపే సానుకూల వాతావరణం సృష్టించడం.
- 'ఎఫ్పిఓ'లలోని మహిళా సభ్యులందరికీ సేవలు అందించుట, వనరులపై నియంత్రణ, అవకాశములు కల్పించుట, మహిళల పేరిట ఆస్తులు ఏర్పాటు చేయుట.
- 'ఎఫ్పిఓ'లను స్థిర మనుగడలో మహిళా రైతుల భాగస్వామ్యం, సహకారముతో సామాజిక ధోరణులు, పద్ధతులలో మార్పు తేవడం.
- 'ఎఫ్పిఓ' లలో లింగసమానతను ప్రోత్సహించే మార్పుకు కారకులుగా, ప్రతినిధులుగా పురుష రైతులతో పాటు బోర్డు సభ్యులకు, సిబ్బందికి బాధ్యత మరియు నిబద్ధత కల్పించడం.
- 'ఎఫ్పిఓ'లలో లింగ సమానతను ప్రోత్సహించే విధంగా, విధానాలను ప్రభావితం చేసే దిశగా సలహా సంప్రదింపులతోపాటు ఆధారములను సృష్టించటం.

## 1 మహిళా రైతుల సామూహీకరణ

'ఎఫ్పిఓ'లలో మరియు విలువ గొలుసులోని అన్ని కార్యకలాపాల్లో మహిళా రైతులకు గుర్తింపు; వారి పాత్ర, నాయకత్వం, భాగస్వామ్యాన్ని మెరుగు పరిచే దిశగా క్రింది చర్యలు చేపట్టవచ్చు:

- వివిధ భాగస్వాములకు లింగపరమైన అవగాహన కల్పించడం
- ఆర్థిక-సామాజిక వర్గాలన్నిటి ప్రాతినిధ్యంతో పాటు కనీసం 50 శాతం మహిళా సభ్యత్వము కలిగిన 'ఎఫ్పిఓ'లు, మహిళలు మాత్రమే సభ్యత్వము కలిగిన 'ఎఫ్పిఓ'లను ప్రోత్సహించడం
- మహిళా రైతులను 'ఎఫ్పిఓ' లలో చేరే విధముగా ప్రోత్సహించుటకు స్వయంసహాయక సంఘాలు (ఎస్హెచ్జి), వాటి సమాఖ్యలతో సంయుక్తంగా పనిచేయడం




## 2 మహిళా నాయకత్వం

'ఎఫ్పిఓ' లు సుస్థిరమైన వృద్ధి చెందే వ్యాపార సంస్థలుగా ఎదగాలంటే మహిళా రైతుల చురుకైన, సమాన భాగస్వామ్యంతో పాటు వారి నాయకత్వం కూడా చాలా ముఖ్యం. దిగువ సూచించిన కార్యకలాపాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు:

- 'ఎఫ్పిఓ' బోర్డు, ఉప-కమిటీలు, చెక్కు సంతకం చేసే వారిలో మహిళలు కనీసం 50 శాతం దాకా ఉండేవిధంగా చూడాలి.
- సామర్థ్యంగల మహిళా నాయకులకు నైపుణ పెంపుదల చేయటము
- లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే మహిళలు, పురుషుల నాయకత్వం ఏర్పరచడం
- 'ఎఫ్పిఓ'లలో విధాన నిర్ణయాల్లో, వ్యాపార కార్యకలాపాల్లో మహిళల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం




## 3 సామర్థ్యం మరియు నైపుణ్యం పెంపుదల




నాయకత్వం, పాలన, వ్యాపార నిర్వహణలో మహిళల ప్రజ్ఞ, నైపుణ్యాల పెంపుదలకు క్రింది అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి:

- లింగ దృక్పథం, సున్నితమైన భాషలో శిక్షణ-సమాచార సాధనాల తయారీ
- సమావేశాలు, శిక్షణ, క్షేత్ర సందర్శనల్లో మహిళా రైతులు పాల్గొనేలా చూడడం
- శిక్షకులకు శిక్షణ (టీవోటీ) ద్వారా 'ఎఫ్పిఓ' లలో లింగ ప్రాధాన్యతపై జాతీయ, ప్రాంతీయ స్థాయి శిక్షకులను రూపొందించడం
- మహిళా 'ఎఫ్పిఓ' ల వృద్ధికి మార్గదర్శకత మరియు చేయూత అందించుట

## 4 వనరులు పొందుట, వాటిపై నియంత్రణ

మహిళా రైతులు తమ పేరున ఆస్తులు కలిగి ఉండటంతో పాటు వనరులు పొందితే కుటుంబంలోనే కాకుండా సమాజంలోనూ వారి స్థితి మెరుగవుతుంది. తమ సభ్యుల అవసరాలు తీర్చడానికి కృషి చేసి 'ఎఫ్పిఓ'లు కింద సూచించిన చర్యలతో మహిళలకు వనరులు, ఆస్తులు పొందే అవకాశములు కల్పించాలి

- ఆస్తి, వనరుల మీద మహిళలకు గల హక్కుపై అవగాహన కల్పించడం
- మహిళలకు ఆస్తులను ఏర్పాటు చేయటము, 'ఎఫ్పిఓ' సేవలు, ప్రభుత్వము నుంచి వచ్చే సబ్సిడీలు పొందేందుకు సమాన అవకాశము కలిగించటము
- మహిళా నాయకత్వం మరియు యాజమాన్యం గల వ్యాపార సంస్థలను ప్రోత్సహించటం, సహకారం అందించటం
- ఉత్పాదకాల కొనుగోలు, ఉత్పత్తుల విక్రయం వంటి మార్కెట్ కార్యకలాపాల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటూ ప్రయోజనం పొందేలా చూడటం

